# మాదక ద్రవ్యాల వాడకం ప్రాణానికి హానికరం



డెంకాడ, మే 4(ఆంధ్రప్రభ): యువత మాదకద్రవ్యాల వాడకం వలన తమ ప్రాణాలకు ముప్పు, ప్రతి ఒక్కరు మాదకద్రవ్యాల పై అవగాహన కలిగి ఉండాలని భోగాపురం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ తెలిపారు, సోమవారం మండలంలోని జొన్నాడ వద్ద గల లెండి ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ వి.వి.రామరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రామకృష్ణ మాట్లాడుతూ, విద్యార్థులు మాదక ద్రవ్యాల దుర్వినియోగ నివారణ, మహిళలపై నేరాల నివారణ, రహదారి ప్రమాదాల ముందస్తు జాగ్రత్తలు, సైబర్ నేరాలు శకి యాప్ నమోదు పై అవగాహన కలిగి ఉండాలని అదేవిధంగా ర్యాగింగ్ వ్యతిరేకత, ఇతర సంబంధిత నేరాలకు దూరంగా ఉంటామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు, ఈ కార్యక్రమంలో డెంకాడ ఎస్సై సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.